---

పల్లవి: ఓ లబ్బీ ఇనరయ్యో ఓ లబ్బీ ఇనరమ్మో
ఈ లోకం గుట్టూ మట్టూ ఇట్టే ఇట్టే విప్పి చెబుతా

మోసం మోసం తాడిని తన్నే వాడుంటే వాడి తల తన్నే వాడున్నాడు
గోతులు తీసే మోసగాడు ఆ గోతిలోనే పడిపోతాడు ఖబడ్దార్ ...
రాజుల్లాగా వస్తారు మహా ఫోజులేమో చూపిస్తారు ||2||
సందు దొరికితే రాజాధి రాజా రాజాధి రాజా
సందు దొరికితే రాజాధి రాజా సఫా చేసి చెక్కేస్తారు ఖబడ్దార్....||పల్లవి||

చేసిన మోసం చెల్లుకు ముందే మీసం మెలి వేస్తుంటారు||2||
గుట్టు కాస్త మరి బట్ట బయలు అయితే ||2||
గుటకలు మింగేస్తుంటారు ఆహ్
గుటకలు మింగేస్తుంటారు బలె బలె బలే ||పల్లవి||

www.telugulyrics.org